ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 234 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 1 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## మాయగాళ్ల మాటలు నమ్మి
# పరిశ్రమలను అడ్డుకోవద్దు

### రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం
### భూమి కోల్పోతున్న రైతుకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** ఈ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుల కోసం ఇంకా సొమ్ము అయినా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ ముగింపు వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. మరోవైపు రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సహా పాలమూరు అభివృద్ధిపై ప్రసంగించారు. నవంబర్ 30వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందన్న ఆయన, సరిగ్గా ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లు వేసి నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపారని అన్నారు.పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ పారుతున్నా జిల్లా ప్రజల కష్టాలు మాత్రం తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు ఏం చేసిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేస్తామంటే, అడుగడుగునా అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతు పండుగలో పాల్గొన్న ఆయన, రుణమాఫీ కాని వారి కోసం మరో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రకటించారు. లక్ష కోట్లతో పాలమూరు రాత మారుస్తామన్న రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పెద్దల

..మిగతా 2లో

## రైతుబంధును శాశ్వతంగా
# బంద్ పెట్టే కుట్ర

### బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు
మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం

..మిగతా 2లో

## తెలంగాణలో చివరి దశకు
# సమగ్ర కుటుంబ సర్వే

### ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
### వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు



**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో

..మిగతా 2లో

# ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకా గాంధీ

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరువనంతాపురం, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక

..మిగతా 2లో

# టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం




**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ..

..మిగతా 2లో



# మహా సస్పెన్స్ కంటిన్యూ

### మహారాష్ట్ర సీఎం రేసులోకి మురళీధర్ మోహొల్?
### సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం

**ముంబై, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం

..మిగతా 2లో

## తుపాకీ తూటాకు మరో
# తెలుగు విద్యార్థి బలి



**ఖమ్మం, నవంబర్ 30 (ప్రభాత ఉదయం):** అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు. అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసు కురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## మాయగాళ్ల మాటలు నమ్మి

# పరిశ్రమలను అడ్డుకోవద్దు

మొదటి పేజీ తరువాయి...

మాయలో పడితే జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. భూసేకరణను అడ్డుకోవద్దని, పాలమూరు బిడ్డ సీఎంగా ఉండీ.. ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే చరిత్ర తనను క్షమించదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉండి, పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే లక్ష కోట్లు ఖర్చు చేస్తే, ఆ ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని విమర్శించారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసొప్పలేదని మండిపడ్డారు. ఎవరెవరో వచ్చి మన జిల్లాను దత్తత తీసుకుంటామని అన్నారని వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డనే ఇప్పుడు సీఎంగా ఉన్నాడన్న ఆయన, ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే తనను చరిత్ర క్షమించదని రేవంత్‌రెడ్డి పలికారు. మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా వద్దా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దలు రెచ్చగొట్టి ఫామ్‌హౌస్‌లలో సేదదీరుతాని, జైలుకెళ్లి బలయ్యేది మీరేనని స్పష్టంచేశారు. పాలమూరు జిల్లా బాగు కోసమే ప్రాజెక్టులు, పరిశ్రమలు



తెస్తున్నానన్న ఆయన, అందరూ సహరికరిస్తేనే అభివృద్ధి సాధ్యమని తేల్చిచెప్పారు. మాయగాళ్ల మాటలు నమ్మి ప్రాజెక్టులను, పరిశ్రమలను మాత్రం అడ్డుకోవద్దని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ హెూదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకా గాంధీ

మొదటి పేజీ తరువాయి...

పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.



## బిల్డింగ్ వర్కర్స్, బీడీ కార్మికులకు ఇందిరమ్మ

# ఇండ్లను వర్తింపచేయాలి

### బిల్డింగ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, నవంబర్ 30(ప్రభాత ఉదయం) బిల్డింగ్, బీడీ,కార్మికులకు ప్రభుత్వం తొలి విడతలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిల్డింగ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో గంధం మదన్,అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నిక్సన్ పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు తొలి విడతలో వికలాంగులు,వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేనివారు, పారిశుద్ధ కార్మికులకు, మాత్రమే తొలివిడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామ నీ అధికారులకు చెప్పడం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో జీవిస్తూ సొంత ఇల్లు లేక ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు గడుపుతున్నారని అన్నారు. బీడీ కార్మికులు తమ జీవనం కోసం ప్రతినిత్యము బీడీలు తయారు చేస్తూ వివిధ అనారోగ్యానికి గురవుతున్న వారు చాలామంది ఉన్నారని ప్రభుత్వం నీరు పేదలైన వారికి మొదటి తొలి ప్రాధాన్యత ఇచ్చి ఇద్దరమ్మా ఇండ్లు నిర్మించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, నందిమల్ల రాములు, బాలస్వామి,రాములు, కే వెంకటన్న,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో చివరి దశకు

# సమగ్ర కుటుంబ సర్వే

మొదటి పేజీ తరువాయి...

ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

మొదటి పేజీ తరువాయి...

ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.



# మహా సస్పెన్స్ కంటిన్యూ

మొదటి పేజీ తరువాయి...

హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహెూల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహెూల్ స్పందించారు.. (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహెూల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు %-% ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన 20 సీట్లు, కాంగ్రెస్ 16, శరద్ పవార్ వర్గం) 10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.చారిత్రాత్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు. ఏక్‌నాథ్ షిండేను నియమించేందుకు బీజేపీ విముఖత చూపడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నారు. వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే.. ఫడ్నవీస్ సీఎంగా ఉంటారని.. డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్ ఉంటారంటూ పేర్కొంటున్నారు.. దీనిపై క్లారిటీ రావాలంటే మరో మూడు రోజులు ఆగాల్సిందే..

## రైతుబంధును శాశ్వతంగా

# బంద్ పెట్టే కుట్ర

మొదటి పేజీ తరువాయి...

దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

## ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్

ఆసిఫాబాద్, నవంబర్ 30 (ప్రభాత ఉదయం): ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శుక్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

# యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి




## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బుద్వేల్, నవంబరు30(ప్రభాత ఉదయం): యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆద్వర్యంలో ఐదు రోజులుగా రాజేం ద్రనగర్ లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (సీటీఐ) లో జరిగిన కాశ్మీరీ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాలలో భారత దేశాన్ని గొప్పగా నిలబెట్టడానికి యువత నైపుణ్యం అవసరమన్నారు. కాశ్మీర్ భూతల స్వర్గమని, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా కాశ్మీర్ ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కాశ్మీర్ లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ య వకులు రాజేంద్రనగర్ లో నిర్వహించిన శిక్షణ లో నేర్చుకున్న అంశాలను కాశ్మీర్ లో అమలు చేయాలన్నారు. హైదరాబాద్ బిర్యానీ తిన్నారా. అని యువత ను ప్రశించిన ఆయన మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి కుటుంబంతో కలసి రావాలని ఆహ్వానించారు. కాశ్మీర్ యువతలో అనేక శక్తి సామర్థ్యాలు దాగి ఉన్నాయన్నారు. వాటిని బయటకు తీసి దేశం కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. అదిశగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్రాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర కో ఆర్డినేటల్ విజయ రావు మాట్లాడుతూ, దేశంలోని 15 రాష్ట్రాలలో శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలలోని యువత అసాంఘిక కార్యక్రమాల పట్ల ఆకర్షితులు కాకుండ ఉండేలా వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన యువత కు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, ఐ సీ ఎం డైరెక్టర్ డాక్టర్ గణేశన్, నెహ్రూ యువ కేంద్రం కు చెందిన యదగిరి, రాంబాబు లు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



పాస్టరమ్మలు

## ఈ నెల 3న పాస్టరమ్మల ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



సిస్టర్ రోజా జాషువా గుమ్మళ్ళ

బుద్వేల్, నవంబరు30(ప్రభాత ఉదయం): ఈ నెల 3వ తేదీన ఉదయం 10 గంటల కు గం డిపేట్ మండలం హైదర్షా కోట్ హిమగిరి నగర్‌లో గల పెనుయేల్ గాస్పెల్ చర్చిలో రాజేంద్రనగర్ పాస్టరమ్మల ఫెలోషిప్ ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు పాస్టరమ్మల ఫెలోషిప్ అధ్యక్షురాలు పి.అనురాధ స్వర్ణకుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్.స్వర్గ రాజారామ్ లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాస్టరమ్మల ఆద్వర్యంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలలో పెనుయేల్ గాస్పెల్ చర్చి కి చెందిన సిస్టర్ రోజా జాషువా గుమ్మళ్ల బైబిల్ సందేశాలను అందజేస్తారన్నారు. స్తుతి ఆరాధనలు, క్రిసస్ కానుకలు ఉంటాయన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సేవ చేస్తున్న పాస్టరమ్మలు, పాస్టర్లందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



వన భోజనాలలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

## రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో కార్తీక మాస వన భోజనాలు

బుద్వేల్, నవంబరు30( ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో శనివారం కార్తీక మాస వన భోజనాలు నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులతో పాటు వారి జీవిత భాగస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బద్రీనాథ్, ఎస్టీఐ సుశీల, మెకానికల్ ఇంజనీర్ నీలిమతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేశ్ మృతి



బుద్వేల్, నవంబరు30(ప్రభాత ఉదయం): సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ శనివారం గుండెపోటుతో దుర్మరణం చెందారు. ఆయన రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. రాజేంద్రనగర్ తో బాలమల్లేశ్ కు అవినాభావ సంబందం ఉంది. రాజేంద్రనగర్ మండల సీపీఐ పార్టీ చేపట్టే కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొనేవారు. బాల మల్లేశ్ మృతికి ఆ పార్టీ నాయకులు పాలమాకుల జంగయ్య, పుస్తకాల నర్సింగ్ రావు, వనంపల్లి జైపాల్ రెడ్డి, సయ్యద్ అప్సర్, జి.సత్యం. ఎం ఎ రియాజ్, బండి నరసింహ తో పాటు వివిధ పార్టీల నాయకులు కోరని బాల్ రాజ్, వనం శ్రీరాములు. పవన్ కుమార్, శంకరయ్య లు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం బుద్వేల్ లోని రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యాలయం లో బాలమల్లేశ్ సంతాప సభ ను నిర్వహిం చడం జరుగుతుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

## కాంగ్రెస్ మోసాలపై వారం రోజుల పాటు బీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు

బుద్వేల్, నవంబరు 30(ప్రజాత ఉదయం): ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని విజయోత్సవాలు చేస్తుందని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు ప్రశ్నిం చారు. శనివారం కాటేదాన్ లోని జీజేపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ గౌడ్, రాజేం ద్రనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన తోకల శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కో కన్వీనర్ బి.మహలింగంగౌడ్, జిల్లా కార్యదర్శి ఎం.కొమరయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.భీమార్జున్ రెడ్డిలు మాట్లాడారు. డిసెంబర్ లో వారం రోజుల పాటు బీజేపీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. డిసెంబర్ 2వ తేదీన రాజేంద్రనగర్ ఆర్డీవో కు కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జీషీట్ దాఖలు చేయనున్నామన్నారు. శివ తేదిన బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం సాయిలో ఒక బహిరంగ సభను కూడా ఏర్పాటు చేసి కాంగ్రెస్ చేసిన హామీలు వాటిని నెరవేర్చకపోవడంపై ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ నెల 5వ తేదీన బూత్ స్థాయిలో పార్టీ సమావేశాలను ఏర్పాటు చేసి సంస్థాగత ఎన్నికలను నిర్వహించుకుం టామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాడెం సుదాకర్, జోగి రవి , మొండ్ నాగేశ్, బీరప్ప, భిక్షపతి యాదవ్, ఆడికె జనార్దన్, మహేందర్ యాదవ్, నరేశ్ యాదవ్, నరసయ్య చారి, శ్రీనివాసరెడ్డి, ప్రలూరి శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బండ్లగూడెం ప్రసాద్, కవిత లు

## హెల్ప్ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో అన్నదానం

బుద్వేల్, నవంబరు30( ప్రభాత ఉదయం): బుద్వేల్ కు చెందిన హెల్ప్ ఆన్ వీల్స్ ట్రస్టు నిర్వాహకులు బండ్లగూడెం ప్రసాద్, కవిత ల ఆధ్వర్యంలో శనివారం బుద్వేల్ లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక రోజు అన్నదానం చేస్తున్నామన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో తాము ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో సిస్టర్ జెరుషా, గుంటి సరేశ్, ఎ మహేందర్, కుమార్, జి. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




ప్రార్థన చేసి ప్రారంభిస్తున్న సిస్టర్ జెరూషా



సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అందచేస్తున్న హైదారాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

## సమగ్ర కుటుంబ సర్వేకు వివరాలు తెలియజేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

బుద్వేల్, నవంబరు 30 (ప్రభాత ఉదయం) : హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నుంచి శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించారు. శాస్త్రీపురం కాలనీలోని ఆయన నివాసానికి దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి.వెంకన్న, రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్. ఎన్యుమరేటర్ మాదవి, సూపర్వైజర్ ఉపేందర్ వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సమగ్ర కుటుంబ సర్వే కు తమ వివరాలు తెలియజేయాలన్నారు. తానే స్వయంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారాన్ని నింపి ఇవ్వడం జరిగిందన్నారు.

## రంగారెడ్డి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రదమ బహుమతి



రంగారెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న బి. పల్లవి కి బహుమతి అందచేస్తున్న జిల్లా స్థాయి అధికారులు

బుద్వేల్, నవంబరు30( ప్రభాత ఉదయం): శంషాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన బి.పల్లవి చేసిన నేచురల్ ఫార్మింగ్ (ప్రకృతి వ్యవసాయం) కు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రదర్శన ను తిరిగి రాష్ట్ర స్థాయి లో ప్రదర్శించడానికి అవకాశం దక్కింది. ఈ ప్రదర్శనను చేయడానికి బి.పల్లవి కి గైడ్ గా వ్యవహరించిన జీవ శాస్త్ర ఉ పాధ్యాయులు వి.అంజనేయులు, సుజాత లు పల్లవిని అభినందించారు. తమ పాఠశాల కు చెందిన విద్యార్థినీ చేసిన ప్రకృతి వ్యవసాయం నమునా కు జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతి వచ్చి రాష్ట్ర స్థాయి. వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఝాన్సీ రాణి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినీ పల్లవి తో పాటు పాఠశాల నుంచి వైజ్యానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను, సహకరించిన ఉపాద్యాయులను, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ కు చెందిన శేఖర్ ను "ఆమె అభినందించారు.

# హైదరాబాదులో ప్రారంభమైన స్టార్ కార్డియాక్ కనెక్ట్ 2024



## జ్యోతి ప్రజ్వలన చేసే స్టార్ కార్డియాక్ కనెక్ట్ 2024ను ప్రారంభిస్తున్న వైద్య నిపుణులు

హైదరాబాద్, నవంబర్ 30(ప్రభాత ఉదయం) చాలాకాలంనుంచి దక్షిణభారతదేశంలోని, మరీ ముఖ్యంగా హైదరాబాద్లోని గుండె వ్యాధి చికిత్సానిపుణులు ఎదురుచూస్తున్న 'స్టార్ కార్డియాక్ కనెక్ట్ 2024' హైదరాబాద్ లో పద్మశ్రీ డాక్టర్ గోపీచంద్ మన్నమ్గా రి సారథ్యంలో ఆరంభమైంది. ఇది రెండు రోజులపాటు జరిగే శిక్షణ, ఉన్నత జ్ఞానసముపార్జన వర్క్షాప్ శిబిరంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. కార్డియాక్ సర్జరీలో, మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ (మిక్స్) లోనూ, రోబోటిక్ కార్డియాక్ సర్జరీ విధానాలలోనూ ఇటీవలి కాలంలో వచ్చిన అధునాతన సాంకేతిక నైపుణ్యం గురించిన పరిచయం, అవసరమైనచోట్ల ఆయా పరికరాలతో కూడిన శిక్షణలకు ఈ వర్క్షాప్ ఉపయోగపడుతుంది. ఈ వర్క్షాప్ నకు సుమారు వందకు మించిన సంఖ్యలో గుండె వ్యాధి చికిత్సానిపుణులైన డాక్టర్లు హాజరవుతున్నారని ఈ శిబిరాన్ని నిర్వాహకులైన స్టార్ హాస్పిటల్స్ వారు తెలియజేశారు. ఈ సర్జన్లకు ఆయా అంశాలలో తగు అవగాహన కలిగించటానికీ, మెరుగైన శిక్షణను అందించటానికి, ఆయా శస్త్రచికిత్స విధానాలలో చేరువగా ఉండి నైపుణ్యాన్ని అందజేయటానికీ టర్కీ, కెనడా, అమెరికా వంటి దేశాల అంతర్జాతీయ శస్త్ర వైద్యనిపుణులు ఈ శిబిరానికి విచ్చేశారు. ఈ శిబిరాల సమయంలో శస్త్రవైద్యనిపుణులకు 'డ విన్చి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ పై పనిచేయగల అవకాశాలూ ఉంటాయనేది విశేషం. ఈ 'స్టార్ కార్డియాక్ కనెక్ట్ 2024' వర్క్ షాప్ నకు పద్మశ్రీ డా. గోపీచంద్ మన్నంతోబాటుగా, ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ స్థాపకులు డా. గుళ్లపల్లి ఎన్. రావ్, టర్కీ దేశంలోని ఇస్తాంబుల్లోని అసిబెదెమ్ విశ్వవిద్యాలయంలో కార్డియోథొరాసిక్ సర్జరీ ప్రొఫెసర్ డా. సెమ్ అల్హన్ నిన్న శుభారంభం చేశారు. తమ ప్రారంభోపన్యాసంలో డా. గోపీచంద్, ఇలాంటి వర్క్ షాపులు, అధునాతన వైద్యవిధానాలను కొత్తతరం వైద్యులకు పరిచయం చేస్తాయనీ, అంతర్జాతీయంగా శస్త్రచికిత్స విధానాలలో వస్తున్న మార్పులపట్ల అవగాహనను పెంచుతాయనీ వివరించారు. ఈ శిబిరాలకు హాజరైనవారు ఇక్కడ నేర్చుకునే అనేక నూతన వైద్యవిధానాలవల్ల రోగులకు మరింత మేలు జరుగుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. డా. గుళ్లపల్లి ఎన్. రావ్ మాట్లాడుతూ, వైద్యులు అందరూ తప్పనిసరిగా '3 హెచ్'లను గుర్తుంచుకోవాలని సూచించారు. వైద్యులు - తమ తలకాయలను (హెడ్), చేతులను (హ్యాండ్స్) జాగ్రత్తగా అదుపులో ఉంచుకోవాలనీ, తమవద్దకు వచ్చిన రోగులపట్ల మంచి మనసుతో (హార్ట్), సహానుభూతితో చూసుకోవాలనీ సలహా ఇచ్చారు. తోటి డాక్టర్ల నైపుణ్యం పెంపొందించటానికి ఇలాంటి శిబిరాలను తమ ఉత్తమ సేవాదృక్పథంతో చేపడుతున్న స్టార్ హాస్పిటల్స్ వారిని డా, రావ్, మనసారా అభినందించారు. గుండె వైద్యరంగంలో తమ అనుభవాలను గురించి, డా. సెమ్ అల్హన్ వివరంగా తెలియజేశారు. తమ ఇస్తాంబుల్లో మొత్తం 2009 నుంచి 2024 జూన్ వరకూ 3,460 గుండె శస్త్రచికిత్సలలోనూ 614 రోబోటిక్ కార్డియాక్ సర్జరీలు చేశామనీ, 221 'మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ' (మిక్స్ సర్జరీలు) చేశామనీ వారు తెలియజేశారు. 113 రోబోటిక్ అసిస్టెడ్ మిని సిఏబిజి శస్త్రచికిత్సలలో- శస్త్రచికిత్సల అనంతరం మరణాలు కానీ, పక్షవాతం వచ్చిన దాఖలాలు కానీ ఏమీ లేవని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ డా. రాహుల్ మెడక్కర్, తమ స్టార్ హాస్పిటల్స్లో సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలలో 99 శాతం సఫలవంతం అవటం ఆనందదాయకమనీ, కొత్తతరం వైద్యులకు శిక్షణను, మార్గదర్శకత్వాన్నీ అందించటంకోసం ఇలాంటి శిబిరాలు, వర్క్షాపుల నిర్వహణలను స్టార్ హాస్పిటల్స్ వారు చేపడుతున్నారనీ వివరించారు.



## రైతు పండుగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొత్తకోట, నవంబర్ 30(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ లో ప్రభుత్వం శనివారం నిర్వహించిన రైతు పండుగ సభకు కొత్తకోట మండల రామ కృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ లు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలమూరు రైతుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా భారీగా తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ఎలక్షన్ సమయం లో చెప్పిన విధంగా రైతులకు వరి ధాన్యం క్వింటాల్ కు 500 బోనస్ త్వరలో రైతు భరోసా పథకాని అమలు చేస్తూ ఒక్కొక్కటిగా అన్ని పథకాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వాగతం పలికారు.





## రైతు పండగ సదస్సుకు బయలుదేరిన రైతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(ప్రభాత ఉదయం)రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్నగర్ జిల్లాలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి 100 ప్రత్యేక బస్సుల్లో 5,000 మంది రైతులు అందరినీ మహబూబ్ నగర్ కి తీసుకవెళ్లడం జరిగిందన్నారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతీ బస్సుకు ఒక లైజన్ అధికారి, నోడల్ అధికారి, ఒక కానిస్టేబుల్ను నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని బస్సులు కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిన్నా రెడ్డి

## రైతు పండుగలో స్టాళ్లను పరిశీలించిన ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

భూత్పూర్, నవంబర్ 30(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా రైతు పండుగ భూత్పూర్ మున్సిపాలిటీ నందు నెలకొల్పిన పలు స్టాళ్లను ప్రణాళిక ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి పెబ్బేరు మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అభినందించిన జిల్లా కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(ప్రభాత ఉదయం)అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన గద్వాల జిల్లా దివ్యాంగులను జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అభినందించారు. రాష్ట్రస్థాయి దివ్యాంగుల పోటీలో గద్వాల జిల్లాకు చెందిన 8 మంది దివ్యాంగులు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారని అన్నారు. చెస్ పోటీల్లో అర్చన, వీరేష్, మధు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందగా, షాట్ ఫుట్, రన్నింగ్ లో మహేశ్వరి ద్వితీయ బహుమతి, ట్రై సైకిల్ లో నౌషాద్ ద్వితీయ బహుమతి పొందారని జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి ఈ సందర్భంగా తెలిపారు.



రైతు పండుగ కార్యక్రమానికి వెళ్తున్న పార్టీ నాయకులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు పండుగకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

నందిగామ,నవంబర్ 30 ,(ప్రభాత ఉదయం ) మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ కార్యక్రమానికి నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండలం అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, ఎంపిటిసి కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్ గౌడ్, బండారు చంద్రపాల్ రెడ్డి, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, చాకలి బాలరాజ్ ,చించేటి కృష్ణ, టైలర్ కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ చాకలి నరసింహులు, మిగతా కార్యకర్తలు రైతు పండుగ కార్యక్రమానికి బయలుదేరారు.



రోడ్లు భవనాలు శాఖ ఈఎంసి మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మల్కాజిగిరి నియోజకవర్గం పౌరుల ప్రయాణ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 30(ప్రభాత ఉదయం) మల్కాజిగిరి నియోజకవర్గంలోని వాజ్పెయి నగర్ వద్ద రైల్వే క్రాసింగ్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సీరియస్ గా స్పందించారు. ఈ సమస్యపై ఆయన రోడ్లు , భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ పి. మధుసూదనరెడ్డి కీ వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వాజ్పయి నగర్ వద్ద రైల్వే గేటు తరచుగా ఎక్కువసేపు మూసివేయబడటం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు, ఉద్యోగులు , విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైళ్లు నిత్యం సర్వీస్లో ఉండడం వల్ల రోడ్డు ప్రయాణం పూర్తిగా నిలిచిపోతున్నదని, ప్రజలు వారి సమస్యల పై తనకు అనేక వినతి పత్రాలను ఇస్తున్న కారణంగా ప్రతిపాదిత రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ ప్రాజెక్టు మల్కాజిగిరి పౌరులకు రద్దీ సమస్యలను తగ్గించడమే కాకుండా, ప్రతిరోజూ వారి ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని %=ఒదీ% అధికారులను కోరుతూ, ప్రజల ప్రయాణ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేస్తే, వాజ్పయి నగర్ పరిసర ప్రాంతాల ప్రజల దైనందిన సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ యం. బి. సి. కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, మేకల రాము యాదవ్ తదితరులు ఉన్నారు.



రైతు పండుగ సభ వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, నవంబర్ 30(ప్రభాత ఉదయం) భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ వద్ద జరుగుతున్న రైతు పండుగ సభ స్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు



## విద్యార్థులకు పాటి ఫైడ్ బిర్యానీ రద్దు చేయాలి

### మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్, నవంబరు 30(ప్రభాత ఉదయం) విద్యార్థులకు పాటి ఫైడ్ బిర్యానీ రద్దు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ప్రైమరీ, జిల్లా పరిషత్, పాఠశాలల్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థి పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు లో ఫుడ్ పైజన్ జరిగిన సంఘటను రాష్ట్ర కేంద్రం నుండి పరిశీలించడానికి ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది మేము పరిశీలించిన దాంట్లో ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో పాటి ఫైడ్ అనే రకం బియ్యం ను కలిపి వస్తుండడంతో అందులో పురుగులు కూడా తొందరగా పడుతున్నాయి. పోషిక ఆహారమని ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చి బియ్యం వండిస్తున్నారు.పాటి ఫైడ్ బియ్యం నీళ్లల్లో పోస్తే పైకి తేలుతున్నాయి. ఈ యొక్క బియ్యం తొందరగా ఉడకవు ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం తొందరగా ఉడుకుతవి కాబట్టి పాటి ఫైడ్ బియ్యం ఉడకకుండా పలుకుగా ఉండడంతో పిల్లలకు జీర్ణం కాకుండా కడుపు ఉబ్బడం వాంతులు కావడంతో పిల్లలు ఆరోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి పాటి ఫైడ్ బియ్యాన్ని వండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం చేస్తున్న పప్పిదాలకు మధ్యాహ్న భోజన కార్మికుల నిర్లక్ష్యమని బలి పశువులను చేస్తున్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో మధ్యాహ్న భోజనము కార్మికులను 23 సంవత్సరాలుగా పని చేసిన కార్మికులను తొలగించడం జరిగింది. కార్మికుల ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.